ఈనాడు
తూర్పుగోదావరి
శుక్రవారం 18 అక్టోబరు 2019
16 పేజీలు

## బ్లాక్‌చైన్ టెక్నాలజీపై అవగాహన

**భానుగుడిసెంటర్:** జేఎన్టీయూకే ఎఫ్‌డీసీ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో బ్లాక్ చైన్ అనే అంశంపై నిర్వహిస్తున్న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ నాల్గవరోజు కొనసాగింది. ఈ కార్యక్రమంలో టీసీఎస్ అధికారి ప్రశాంతి సాహూ పాల్గొని బ్లాక్‌చైన్ టెక్నాలజీపై ప్రసంగించారు.

## జేఎన్టీయూకే లియో క్లబ్ కార్యవర్గం ఎన్నిక

**భానుగుడి సెంటర్, న్యూస్‌టుడే:** విద్యార్థి దశ నుంచి సమాజ సేవకు పాటుపడాలని లయన్స్ క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ ప్రెసిడెంట్ డాక్టర్ బాదం బాలకృష్ణ పేర్కొన్నారు. గురువారం జేఎన్టీయూకే పీఈ, పీసీఈ విభాగ సమావేశ మందిరంలో లియో క్లబ్ కాకినాడ జేఎన్టీయూకే నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాలకృష్ణ హాజరై మాట్లాడారు. లియో క్లబ్‌తో విద్యార్థుల్లో సేవా భావాన్ని పెంపొందించి సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహించేలా ప్రోత్సహిస్తామన్నారు. విద్యార్థులు విద్యతో పాటు సమాజాభివృద్ధికి తమ వంతు సహాయసహకారాలు అందించాలన్నారు. లియో క్లబ్‌తో పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ, స్వచ్ఛ భారత్, నిరక్షరాస్యత నిర్మూలనపై వినూత్న కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇటువంటి కార్యక్రమాలతో విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు అలవడతాయన్నారు. అనంతరం లియో క్లబ్ జేఎన్టీయూకే నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్షురాలిగా ఆర్.థెరిసాజో, కార్యదర్శిగా బి.కిరణ్మయి, కోశాధికారిగా ఎ.నాగసాయితేజ ఎన్నికయ్యారు. వీరిచే బాదం బాలకృష్ణ ప్రమాణ స్వీకారం చేయించి అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కాకినాడ అధ్యక్షుడు కె.శ్రీనివాస్, సీఎస్ఈ విభాగ అధ్యాపకులు ఎస్.చంద్రశేఖర్, లియో క్లబ్ కాకినాడ జేఎన్టీయూకే సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



క్లబ్ అధ్యక్షురాలిగా ఎన్నికైన ఆర్.థెరిసాజోని అభినందిస్తున్న డాక్టర్ బాదం బాలకృష్ణ